6_6.qxd 3/24/2026 11:29 PM Page 1



## ఆత్మహత్యాయత్నానికి యత్నించిన యువకుల్ని సకాలంలో రక్షించిన ఎస్సై వెంకటరమణయ్య



**పెద్దదోర్నాల, మార్చి 24, ప్రభాతవార్త**

ఆత్మహత్యకు యత్నించిన ఓ యువకుని సకాలంలో గుర్తించి ప్రాణాపాయం నుంచి కాపాడిన దోర్నాల ఎస్సై ఎస్.వెంకట రమణయ్య మానవత్వాన్ని చాటుకున్నారు. యర్రగొండపాలెంకు చెందిన మధు అనే యువకుడు ఇంట్లో వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకోవాలని ఇంటి నుండి నేటి అర్ధరాత్రి బయటకు వచ్చాడు. ఆ వ్యక్తి దోర్నాల వైపుకే వచ్చాడని ఎస్సై ఎస్.వెంకటరమణయ్యకు సమాచారం వచ్చింది. ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి దోర్నాల వైపుకే వచ్చాడని సమాచారం రావడంతో ఎస్సై ఎస్.వెంకటరమణయ్య యుద్ధ ప్రాతిపదికన స్పందించి తన సిబ్బందితో కలిసి సాంకేతిక పరిజ్ఞానంతో గాలింపు చేపట్టి ఆ వ్యక్తిని మండలంలోని అయినముక్కల గ్రామం వద్ద గుర్తించి కనుగొన్నారు. అప్రమత్తంగా వ్యవహరించి యువకుల్ని రక్షించారు. అతనికి ధైర్యం చెప్పి సమస్యల నుండి బయట పడే మార్గాలను సూచించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆ తదుపరి కుటుంబ సభ్యులకు ఆ యువకుని అప్పగించారు. ఈ ఘటనలో ఎస్సై వెంకటరమణయ్య చాకచక్యంగా స్పందించకపోయి ఉంటే అనర్థం జరిగేదని స్థానికులు భావిస్తున్నారు. ఎస్సై వెంకట రమణయ్య స్పందనను ప్రజలు నాయకులు అభినందిస్తూ, పోలీసుల సేవాభావం సమాజానికి ఆదర్శమని కొనియాడారు. సమస్యలు వచ్చినప్పుడు యువత ఆత్మహత్య లాంటి ఆలోచనలు చేయకుండా కుటుంబ సభ్యులతో స్నేహత వహించి, అవసరమైతే పోలీసులను సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలని ఎస్సై ఎస్.వెంకట రమణయ్య సూచించారు.

## నవజీవన్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆరాధన మహోత్సవంలో బట్టల పంపిణీ



**యర్రగొండపాలెం, మార్చి 24, ప్రభాతవార్త**

యర్రగొండపాలెం పట్టణంలోని నవజీవన్ ఫెలోషిప్ చర్చి వద్ద మాకం జీవయ్య అధ్యక్షతన భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు జరిగాయి. ఈ ప్రార్థనలో దైవ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రార్థనలు నిర్వహించారు. ముఖ్యంగా మాకం జీవయ్య రోగుల కొరకు, భక్తుల కుటుంబ శాంతి కొరకు స్వస్థత, ఆరోగ్యం సుఖశాంతుల కోసం ప్రార్థనలు చేసి దేవుని ప్రేమ, క్షమ, సేవా భావం గురించి సందేశం అందించారు. అనంతరం సంఘం కార్యాలయంలో పేదలకు దుస్తుల పంపిణీ జరిగింది. సంఘం అధ్యక్షులు జీవయ్య చేతుల మీదుగా 50 మంది పేదలకు దుస్తుల పంపిణీ చేశారు. ప్రతి ఏడాది పేదలకు ఆసరా అందించడం కోసం సంఘం తరుపున దుస్తుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

## కొండలు గుట్టలపై అగ్గి పచ్చదనం బుగ్గి





**యర్రగొండపాలెం, మార్చి 24, ప్రభాతవార్త**

యర్రగొండపాలెం పట్టణానికి చెందిన దాపు షీలాస్కూలు వెనుక భాగంలో ఉన్న కొండ బోడుగుట్టలపై ఆకతాయిలు అగ్గిపెట్టడంతో అక్కడి పరిసరాల పొలాలపైకి రేగిన మంటలతో మొక్కలున్న పంటలు, చెట్లు చేమలు, చెట్లలోని పక్షుల గుళ్ళు ఆ గుళ్ళల్లో వాటి పిల్లలు, గుట్టలు గుట్టలు,కంచేలు, మంచేలు కాలి బూడిదయ్యాయి. ఇప్పటికే అటవీశాఖ అధికారులు నిప్పు పెట్టే వారిని హెచ్చరిస్తూ అగ్గిపెట్టెలు, నిప్పురాజేసే లైటర్లు నిషేధించిన వారి మాటలను ఆలకించే పరిస్థితులలో ఆకతాయిలు లేరు. కొండ బోడులు కనపడితే చాలు వారి ఇష్టానుసారంగా నిప్పును రాజేస్తునే ఉన్నారు. వీటి నుంచి వచ్చే మంటల ప్రభావం పంటలపై పడి ఏటికి ఏడు రైతులు మంటల వల్ల నష్టపోతూనే ఉన్నారు. పంటలకు మంటలు అంటుకొని నష్టపోయిన రైతులు గగ్గోలు పెడుతుంటే ఆలకించే నాధుడే లేడనే మాటలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఎక్కడో కొండ బోడులపై నిప్పు పెట్టడంతో ఆ మంటలు రేగి పచ్చని పైర్లు, పంట పొలాల్లోని మొక్కులు సైతం కాలిపోయాయి. ఆ మంటలు ఎగిసి గాలి ఎటు విస్తే అటు మంటలు రేగుతూ కిలో మీటర్ల పరిధిలో పయనిస్తూ షీలా హైస్కూల్ దగ్గరి విశ్వబ్రాహ్మణ స్మశాన వాటిక కొండ బోడు తగలబడింది.దీంతో ఆ పరిసరాలలోని పచ్చదనం కాలిపోవడంతో పచ్చదనం కనుమరుగవుతుందని అక్కడి కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆ స్మశాన వాటికకు దగ్గరలోని షీలా హైస్కూల్, అక్కడే కాలనీ ఉండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. రానున్న వేసవి దృష్ట్యా ఇలా కొండలకు, బోడులకు నిప్పు పెట్టే వారిపై చర్యలు గైకొనాలని బాధిత రైతుల పంటలను సంరక్షించే బాధ్యత అధికారులు తీసుకోవాలని, నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

## జిల్లా స్థాయి ఛాంపియన్ పోటీల్లో విజేతలుగా నిలిచిన నలుగురు విద్యార్థులు



**పుల్లలచెరువు, మార్చి 24, ప్రభాతవార్త**

జిల్లా స్థాయి చెస్ ఛాంపియన్ షిప్‌లో శతకోడు విద్యార్థుల ప్రతిభ సాధించారని ఆ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయ సిబ్బంది తెలిపారు. ఈ పోటీలు మార్కాపురం జిల్లా కేంద్రం నందు ఆదివారం నాడు మొదటి సారిగా ఛాంపియన్ షిప్ పోటీలను నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. అదే విధంగా ఈ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులు శతకోడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఛాంపియన్ షిప్ పోటీల్లో మొదటి సారిగా అత్యుత్తమ ప్రతిభను కనపరిచారని అన్నారు. వీరిలో అండర్-19 బాలుర విభాగంలో బి.శివకృష్ణ , బాలికల విభాగంలో ఎల్.నయోమి ప్రథమ ద్వితీయ స్థానాల్లో గెలుపొందారని వారన్నారు. అండర్-17 విభాగంలో వై.మణికంఠ, యు.రాజు ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచారని వారు తెలిపారు. కాబట్టి ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనపరిచిన విద్యార్థులకు కోచింగ్ అందించిన ఇంటర్నేషనల్ రేటింగ్ ప్లేయర్, పాఠశాల మ్యాథ్స్ టీచర్ అయిన పి.కుమార స్వామిని, సహాయ సహకారాలు అందించిన ఫిజిక్స్ ఉపాధ్యాయులైన పి.బసవేశ్వరరావులను మండల విద్యాశాఖ అధికారి వెంకట భాస్కర్ అభినందించారు. అనంతరం ఈ విద్యార్థులు ముందు రోజుల్లో జరగబోయే రాష్ట్ర స్థాయి ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొంటారని ఉపాధ్యాయ సిబ్బంది తెలిపారు.

## నేల ఆరోగ్యం పోషకాలు యాజమాన్యంపై రైతులకు శిక్షణ కార్యక్రమం



**గిద్దలూరు, మార్చి 24,ప్రభాతవార్త**

మండలంలోని సంజీవరాయునిపేట గ్రామంలో మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మ పథకంలో భాగంగా నేల ఆరోగ్యం, పోషకాలు యాజమాన్యంపై రైతులకు మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయంలో అధిక దిగుబడుల కొరకు రైతులు విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు వాడుతున్నారు. రసాయనిక ఎరువులను పంటలలో అధికంగా వాడడం వలన భూమి యొక్క భౌతిక, రసాయన లక్షణాలు దెబ్బతింటాయని దీని వలన నేల ఆరోగ్యం దెబ్బతినడం, సూక్ష్మజీవుల నాశనం, భూమి చౌడుబారడం, పెట్టుబడుల పెరుగుదల, పర్యావరణ సమస్యలు మొదలైన అనేక నష్టాలు ఉన్నాయని తెలిపారు. నివారణ మార్గాలైన సేంద్రియ ఎరువులు వాడటం, పచ్చిరొట్టెలు వేసి దున్నడం, పశువుల ఎరువు వాడటం, వంటివి చేయడం ద్వారా నేలలో సేంద్రియ కర్బనం పెంచాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనివవాసరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు శంకరమ్మ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆనంద్, రైతులు పాల్గొన్నారు.

## మేడపి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం



**త్రిపురాంతకం, మార్చి 24,ప్రభాతావార్త**

మండలంలోని మేడపి గ్రామంలో వ్యవసాయ అధికారి సంగమేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రైతున్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సంగమేశ్వర రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు రైతన్న మీకోసం కార్యక్రమం యొక్క ఉద్దేశం తెలియపరుస్తూ ప్రభుత్వం చూచించిన పంచ సూత్రాలు అయిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ఐదు అంశాలను పూర్తిగా చదివి రైతులకు వివరించారు. అలానే రైతులు మేలైన తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందే పంటలను సాగుచెయ్యాలని, ప్రస్తుతం పడుతున్న అకాల వర్షాలకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సంగమేశ్వర రెడ్డి, త్రిపురాంతకం మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు మేకల వలరాజు, గ్రామ పెద్దలు, రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పి లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం జిల్లాలో గ్యాస్ గోదాములపై ఆకస్మిక తనిఖీలు




**మార్కాపురం, మార్చి 24, ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లాలో గ్యాస్ గోదాములపై జిల్లా పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు, ఆదేశాల మేరకు త్రిపురాంతకం, వెలిగండ్ల, కనిగిరి, టీవీ పల్లి, రాచర్ల, సియస్ పురం తదితర ప్రాంతాల్లో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో సంబంధిత రెవెన్యూ అధికారులు, సీఐలు, ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. గోదాముల్లో అమలు చేస్తున్న భద్రతా చర్యలు, అగ్నిమాపక సదుపాయాలు, తగిన నీటి వసతి, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. అదేవిధంగా గ్యాస్ సిలిండర్ల నిల్వ, సరఫరా విధానాలు, రవాణా సమయంలో పాటించాల్సిన భద్రతా నిబంధనలు, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. గోదాముల యజమానులు చట్టపరమైన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరా కొనసాగించాలని, నిల్వలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, అక్రమ రవాణా, అవకతవకలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని రక్షణ చర్యలను కచ్చితంగా అమలు చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

## పరీక్షల ద్వారా స్వచ్ఛమైన నీటిని గుర్తించండి




**రాచర్ల, మార్చి 24, ప్రభాతవార్త**

ఫీల్డ్ టెస్ట్ కిట్స్ (ఎఫ్‌టికే) ద్వారా స్వచ్ఛమైన నీటిని గుర్తించాలని మండల ఎంపీడీవో ఎస్ వెంకట్రామిరెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఆయన ఎఫ్ టి కే కార్యక్రమంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు పిఎస్‌లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గ్రామాల్లో పర్యటించి మోటార్లు, చేతిపంపుల ద్వారా వచ్చే నీరు త్రాగేందుకు పనికొస్తాయా లేదా అని పరీక్షించి స్వచ్ఛమైన త్రాగునీరు మాత్రమే ప్రజలకు అందే విధంగా చూడాలన్నారు. పరీక్షల ద్వారా ఫ్లోరిన్ వాటర్ గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలాన్నారు. ముఖ్యంగా ఇంటి పన్నుల వసూలు 80శాతం మాత్రమే పూర్తయిందని మిగిలిన 20 శాతం ఒకటి, రెండు రోజుల్లో పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. గౌతవరం, ఒద్దులవాగుపల్లి, సోమిదేవిపల్లి, కాల్వపల్లి, గ్రామాలు మాత్రమే నూరు శాతం వసూలు జరిగిందని మిగిలిన గ్రామాల్లో జరగవలసి ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఓవికెఎస్ కుమార్ పిఎస్‌లు అనిల్, సురేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేష్ రెడ్డి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## నిబంధనలు తప్పకుండా పాటించాలి



**రాచర్ల, మార్చి 24 ,ప్రభాతవార్త**

గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు నిబంధనలు తప్పక పాటించాలని ఏఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మంగళవారం ఆయన రాచర్ల గ్యాస్ గోదామును ఆకస్మిక తనిఖీ చేశారు. గోదాముల్లో అమలు చేస్తున్న భద్రత చర్యలు అగ్నిమాపక సదుపాయాలు తగినంత నీటి వసతి అత్యవసర పరిస్థితుల్లో స్పందించే ఏర్పాట్లు అంశాలను పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు ఇచ్చారు. సిలిండర్ల నిల్వ సరఫరా విధానాలు రవాణా సమయంలో పాటించాల్సిన భద్రత నిబంధనలు వాటికి సంబంధించిన రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి తెలుసుకున్నారు. అక్రమ రవాణాకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రమాదాల నివారణకు రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు సమస్యలుంటే పోలీసుల దృష్టికి తేవాలన్నారు.

## రేపు షిరిడి సాయి మందిరంలో శ్రీ సీతారామ కళ్యాణం మరియు గంధ మహోత్సవం



**సింగరాయకొండ,మార్చి 24, ప్రభాతవార్త**

సింగరాయకొండ మండల కేంద్రంలోని షిరిడి సాయి మందిరంలో గురువారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారామ కళ్యాణం, గంధ మహోత్సవం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు శ్రీ షిరిడి సాయి మందిర్ ట్రస్ట్ చైర్మన్ కొల్లూరు సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఉదయం పంచామృతాభిషేకం, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, అనంతరం శ్రీ సీతారామ కళ్యాణం నిర్వహిస్తారు. మధ్యాహ్నం హారతి, ప్రసాద వినియోగం ఉండగా, సాయంత్రం గంధ మహోత్సవం జరగనుంది.ఈ కార్యక్రమాన్ని మలినేని విద్యాసంస్థల చైర్మన్ మలినేని పెరుమాళ్ళు, వారి ధర్మపత్ని మధురిమల సౌజన్యంతో, శ్రీ సీతారామ కళ్యాణాన్ని గన్ని వెంకట్రామ సత్య నారాయణ మూర్తి వారి ధర్మపత్ని నాగ పుష్ప కుమారి ల సౌజన్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.గంధ మహోత్సవ శోభాయాత్రలో భక్తులు పాల్గొని, అనంతరం సాయి మందిరంలో జరిగే గంధాభిషేకంలో పాల్గొని గంధ ప్రసాదం స్వీకరించాలని కోరారు.

## కళ్యాణ మండపం పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

### - ఆలయ చైర్మన్ సన్నే బోయిన శ్రీనువాసులు నాయుడు



**సింగరాయకొండ, మార్చి 24, ప్రభాతవార్త**

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మరియు దాతల సహకారంతో నిర్మిస్తున్న కళ్యాణ మండపం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు అధికారులకు సూచించారు.మండలంలో దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధి గాంచిన పాత సింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో టీటీడీ మరియు దాతలు సహకారంతో నిర్మిస్తున్న కళ్యాణ మండపం పనులను ఆయన పరిశీలించారు.దక్షిణ వైపు మెట్ల మార్గం పక్కన నిర్మాణంలో ఉన్న మండపం పనులు చివరి దశకు చేరుకోవడంతో వేదిక, వంటశాల, భోజనశాల, మరుగుదొడ్ల పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేసి దేవస్థానానికి అప్పగించాలని టీటీడీ ఇంజనీరింగ్ అధికారులు, గుత్తేదారుకు సూచించారు.కళ్యాణ మండపం పూర్తయితే భక్తులకు శుభకార్యాల నిర్వహణకు సౌకర్యం కలుగుతుందని తెలిపారు. అలాగే కళ్యాణ వేదిక విస్తీర్ణాన్ని కొంత పెంచి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరారు. మరో 20 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని టీటీడీ అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఈఓ పి. కృష్ణవేణి, ధర్మకర్తల మండలి సభ్యులు కృపాసాగర్, కుంచాల రమణయ్య, కొంజేటి మధు తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన - దివ్యాంగ విద్యార్థికి వీల్‌చైర్ ఏర్పాటు



**సింగరాయకొండ, మార్చి 24, ప్రభాతవార్త**

కొండేపి గురుకుల పరీక్షా కేంద్రంలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న ఓ దివ్యాంగ విద్యార్థికి వీల్‌చైర్ ఏర్పాటు చేయించిన కొండేపి మండల విద్యాశాఖ అధికారులను, అలాగే సమస్యను వెలుగులోకి తీసుకొచ్చిన వార్త దిన పత్రిక సంపాదకులను ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ ప్రకాశం జిల్లా శాఖ అధ్యక్షుడు కోడూరి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి సి.హెచ్ ప్రభాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో అభినందించారు.మార్చి 19న వార్త దిన పత్రికలో నిబంధనలకు విరుద్ధంగా టెన్త్ పరీక్షల నిర్వహణపై వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు.దివ్యాంగ విద్యార్థులు సౌకర్యంగా పరీక్షలు రాసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

## ఉపాధ్యాయ సమస్యలపై కందుకూరులో యూటీఎఫ్ రణబేరి

### - ఆర్థిక బకాయిలు చెల్లించాలి - నిరాహారదీక్షలో నేతలు డిమాండ్

### - ఏప్రిల్ 1నుంచి ఉద్యమం తీవ్రతరం




**కందుకూరు మార్చి 24, ప్రభాతవార్త**

కందుకూరు యూటీఎఫ్ (ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్) ఆధ్వర్యంలో మంగళవారం 'రణబేరి' ఒక రోజు నిరాహారదీక్ష కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర సంఘం పిలుపులో భాగంగా ఆర్థికబకాయిల సాధనకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఆర్థిక బకాయిలు తక్షణమే చెల్లించకపోతే ఏప్రిల్ 1,2 తేదీల నుంచి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ పరిసర మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి పొన్నగంటి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు,రాష్ట్ర కౌన్సిలర్ గొర్రెపాటి మధుసూదన్‌రావులు హాజరైనారు.ఈ సందర్భంగా కిలారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి కూటమినేతలు అనేక హామీలు ఇచ్చారన్నారు.ఇందులో ప్రధానంగా పిఆర్సి సకాలంలో అమలు చేస్తామని, డి.ఏ.బకాయి వెంటనే చెల్లిస్తామని,ఆరోగ్య పథకమును సంస్కరిస్తామని, పెన్షనర్ల ప్రయోజనాలను సకాలంలో అందిస్తామంటూ అనేక హామీలు గుప్పిచ్చారని తెలిపారు.అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా పట్టించుకోలేదన్నారు.గత సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ దుర్మార్గ విధానాల కారణంగా నిలిచిపోయిన రూ.20కోట్ల పైగా బకాయిని అధికారంలోకి రాగానే చెల్లిస్తామని చెప్పిన ప్రస్తుత ప్రభుత్వం తిరిగి గత ప్రభుత్వ దోరణినే అవలంబిస్తుందన్నారు.రాష్ట్ర కౌన్సిలర్ గొర్రెపాటి మధుసూదన్‌రావు మాట్లాడుతూ 2021 నుంచి పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్‌లు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు.జిల్లా కార్యదర్శి పొన్నగంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగి చనిపోయిన సందర్భంలో చెల్లించాల్సిన మట్టి ఖర్చులు కూడా ప్రభుత్వం చెల్లించలేదని విమర్శించారు. కావున ఈ ఆర్థికడిమాండ్లపై ప్రభుత్వం స్పందించకుంటే ఏప్రిల్ 1,2 తేదీల్లో అన్ని జిల్లా కేంద్రాల్లో రిలే నిరాహార దీక్షలు,ఏప్రిల్ 28న చలో సెక్రటేరియట్ కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆడిట్ కమిటిమెంబర్ పొన్నగంటి భాస్కర్ రావు,సంక్షేమ పథక డైరెక్టర్ ఎంఎం సుధాకర్‌రావు మండల శాఖల అధ్యక్ష,కార్యదర్సులు చిత్తారు వెంకటేశ్వర్లు,మన్నం మాధవరావు,సాలి సూర్యనారాయణ,మక్కెన రమేష్ బాబు,వున్నం వెంకట్రావు,ఎన్.వి.మల్లికార్జున మరియు సీనియర్లు పి.మురళీకృష్ణ, ఓ.వి.రమణయ్య లెనినా తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి నివారణలో ప్రధమస్దానంలో మాచవరం పీహెచ్‌సీ

### - ప్రశంసలు అందుకున్న అవార్డు డా॥ రాకేష్‌కుమార్

**కందుకూరు మార్చి 24, ప్రభాతవార్త**

కందుకూరు మండలలోని మాచవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం క్షయవ్యాధినివారణలో జిల్లా అధికారులు ప్రశంసలు అందుకుంది.ఇందులో బాగంగా మంగళవారం నెల్లూరు ఏసీఆర్ మెడికల్ కాలేజి ప్రాంగణంలో మాచవంర డా॥ సిహెచ్.రాకేష్ కుమార్‌కు జిల్లా అధికారులు ప్రశంలు అందచేశారు.సేవలకు చిహ్నంగా జాతిపిత మహాత్మాగాంది ప్రతిమను బహుకరించారు. వివరాల్లోకి వెళితే...2025 ఏడాదిలో నెల్లూరు జిల్లావ్యాప్తంగా క్షయవ్యాధి నిర్మూలించెందుకు జిల్లాలోని అన్ని ప్రాధమిక ఆరోగ్యకేంద్రాలకు ప్రభుత్వం మార్గదర్శకాలు నిర్దేశించింది.వీటిని కందుకూరు మండలంలోని మాచవరం పీహెచ్‌సీ వైద్యసిబ్బంది అందిపుచ్చుకున్నారు. డా॥సిహెచ్.రాకేష్‌కుమార్ నేతృత్వంలో వైద్యసిబ్బంది క్షేత్రస్దాయిలోకి వెళ్లారు. ప్రభుత్వవిధివిదానాలు అమలు పరిచారు. వ్యాధినిరోధక చర్యలు చేపట్టరు.దీనితో మండలం లోని పందలపాడు,జిల్లెళ్లమూడి,నరిశెట్టివారిపాలెం,విక్కిరాలపేట,బలిజపాలెం గ్రామాలలో పూర్తిగా క్షయవ్యాధి నిర్మూలనకు కృషిచేశారు.ఈ నేపద్యంలో ప్రధానమంత్రి టీబి ముక్తబారత్ కార్యక్రమంలో బాగంగా ఈ నెల 8వ తేదీన నెల్లూరు జిల్లాకి చెందిన టీబీ పర్యవేక్షకబృందం ఆయా గ్రామాల్లో పర్యటించింది.పూర్వపరాలు పరిశీలించారు. ప్రతి 1000మంది జనాబాలో 30నుంచి 50మందికి క్షయ వ్యాధినిర్ధారణ పరీక్షలు చేపట్టారు.అందులో కనీసం ఒకరికి కూడా పాజిటివ్ రిజల్ట్‌రాలేదు. దీంతో ఆయా గ్రామాలను క్షయరహితగ్రామాలుగా నిర్ధారించారు.ఇదే విధంగా జిల్లావ్యాప్తంగా పరిశీలనచేశారు.ఇందులో మాచవరం పిహెచ్‌సీ మాత్రమే 6 గ్రామాలలో క్షయవ్యాధినిర్మూలించి ప్రధమస్దానంలో నిలిచింది. 2వ స్దానం ముత్తుకూరు పీహెచ్‌సీకి దక్కింది. దీంతో మంగళవారం ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి సుజాత మరియు డిఎల్‌ఎటివో ఖాదర్‌వలిలు జిల్లా కలెక్టర్ తరపున డాక్టర్ సిహెచ్ రాకేష్‌కుమార్‌కు నెల్లూరులోని మెడికల్‌కాలేజీ ఆవరణలో ప్రశంసాపత్రం అందచేశారు.జాతిపిత మహాత్మా గాంధీ ప్రతిమను బహుకరించారు.ఈ



కార్యక్రమంలో టీబీ వ్యాధినివారణ సమన్వయ అధికారి శ్రీమన్నారాయణతో పాటు పలువురు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.ఇందుకు సహకరించిన వైద్యసిబ్బందికి డాక్టర్ రాకేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడాకారులకు వాలీబాల్ కిట్స్ పంపిణీ




**సంతనూతలపాడు, మార్చి 24, ప్రభాతవార్త**
ఆసక్తి గల క్రీడాకారులకు తమ ఫౌండేషన్ తరుపున క్రీడా సామాగ్రి అందజేస్తున్నట్లు సన్ హెల్పింగ్ పీపుల్ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ చలగాల కిషోర్ కుమార్ తెలిపారు. మండల కేంద్రమైన మద్దిపాడులో పలువురు యువతకు మంగళవారం నాడు వాలీబాల్ కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా పుస్తకాలను కూడా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా కళాశాలలు, పాఠశాలలో ఆసక్తిగల క్రీడాకారులకు క్రీడా పరికరాలు కూడా అందజేస్తూ వారిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. నిరుపేదలకు, ఎటువంటి ఆధారం లేని రోడ్డు పక్కన నివసించే వారికి ఉచితంగా ఆహారం, సరుకులు పంపిణీ చేయడం, యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా అనేక సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులు అందజేస్తున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో తమఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ధనుంజయ వ్మ, మహేష్, దాసు, జాను తదితరులు పాల్గొన్నారు.

## యుఎఫ్ఎస్ సర్వేను పరిశీలించిన డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్




**సంతనూతలపాడు, మార్చి 24, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం గుడిపాడు గ్రామంలో మంగళవారం నాడు యుఎఫ్‌సర్వేను డిప్యూటీ ఎంపీడీవో(జీఎస్‌డబ్ల్యూఎస్ ఆఫీసర్) పి.రవికుమార్ పరిశీలించారు.సిటిజిని కేవైసీ, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను సత్వరమే పూర్తి చేయాలని డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్ ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఐవీఆర్ఎస్ కాల్స్ ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఇళ్ల పన్నులు చెల్లించి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్.జ్యోతి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# హౌస్ టాక్స్ కలెక్షన్‌ను వేగవంతం చేయాలి




**సంతనూతలపాడు, మార్చి 24, ప్రభాతవార్త**
హౌస్ టాక్స్ కలెక్షన్‌ను సచివాలయ సిబ్బంది వేగవంతం చేయాలని సంతనూతలపాడు ఎంపీడీవో డి.సురేష్‌బాబు ఆదేశించారు. సంతనూతలపాడు మండలం రుద్రవరం, గురువారెడ్డిపాలెం గ్రామంలో మంగళవారం నాడు ఎంపీడీవో సురేష్‌బాబు హౌస్ టాక్స్ కలెక్షన్ ను పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతి రోజు టార్గెట్ ప్రకారం హౌస్ టాక్స్ వసూళ్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం, పంచాయతీ అభివృద్ధి అధికారి మమత, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్‌ను రైతులు సద్వినియోగ పరుచుకోవాలి

### - ఎమ్మెల్యే విజయ్‌కుమార్





**సంతనూతలపాడు, మార్చి 24, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం కొనగానివారి పాలెం గ్రామంలో మంగళవారం సాయంత్రం రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా ఇరవై వేలు అందించిన సందర్భంగా ముఖ్యంగా రైతులకు వాటి కరపత్రాలను సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు మండల వ్యవసాయాధికారిణి పి.పావని అధ్యక్షత వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఏడాది రైతుకు ఉచితంగా అందిస్తున్న 20 వేల రూపాయలను, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయశాఖ పథకాలను రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజయ్ కుమార్ కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి ఎన్నికల ముందు వాగ్దానాలను అమలుపరుస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలను అందజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీలకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అడకా స్వాములు, కొనగానివారిపాలెం సర్పంచ్ నాదెండ్ల మల్లయ్య, కొనగానివారిపాలెం గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షులు పూనాటి శ్రీనివాసావు, మండల టీఎన్‌టీయూసీ అధ్యక్షులు పావులూరి నారాయణస్వామి చౌదరి, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట సురేష్‌బాబు, మండలతెలుగు మహిళా అధ్యక్షురాలు నార్నే మాధవిలత, సంతనూతలపాడు మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, బాపట్ల పార్లమెంట్ టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు గొల్లపూడి శ్రీనివాసావు, మండల టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, కొనగానివారిపాలెం గ్రామ టీడీపీ నాయకులు నాదెండ్ల మల్లికార్జున, నాదెండ్ల ఆంజనేయులు, గుమ్మలంపాడు గ్రామ టీడీపీ అధ్యక్షులు బొడ్డపాటి చంద్రశేఖర్, ఎనికపాడు గ్రామ టీడీపీ పార్టీ యూనిట్ ఇన్‌చార్జి నల్లూరు గోపి, తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి, ఎంపీడీవో డి.సురేష్ బాబు, వెలుగు ఏపీఎం టి.బాబురావు, వ్యవసాయ మార్కెట్ యార్డు సూపర్‌వైజర్ పి.వెంకటేశ్వర్లు, టీడీపీ నేత పాతూరి రాంబాబు, ఒంగోలు ఎన్సెస్పీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు నల్లూరి కృష్ణారావు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# గేట్-2026లో ఆల్ ఇండియా 13వ ర్యాంక్

## సాధించిన మార్కాపురం యువకుడు



**మార్కాపురం టౌన్, మార్చి 24, ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణానికి చెందిన యువకుడు ఇమ్మడి ఫణీంద్ర కుమార్ గేట్-2026 పరీక్షలో ఆల్ ఇండియా స్థాయిలో 13వ ర్యాంక్ సాధించి విశేష ప్రతిభ కనబరిచాడు. ఈ అరుదైన విజయంతో కుటుంబ సభ్యులతో పాటు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాధారణ కుటుంబంలో జన్మించిన ఫణీంద్ర కుమార్ తండ్రి ఇమ్మడి రామ సుబ్బారావు గొట్టిపడియలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తల్లి గృహిణిగా ఉంటూ చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి పెంపొందించారు. విద్యలో ప్రతి దశలోనూ మెరుగైన ఫలితాలు సాధిస్తూ ముందుకు సాగిన ఫణీంద్ర ప్రస్తుతం ఆంధ్ర యూనివర్సిటీలో మెటలర్జికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. ఇంజినీరింగ్ పూర్తి చేసిన అనంతరం జెఎస్‌డబ్ల్యూ సంస్థలో ఉద్యోగం చేపట్టిన ఆయన, ఉన్నత లక్ష్యాల సాధన కోసం ఆ ఉద్యోగాన్ని వదిలి గేట్ పరీక్షకు సిద్ధమయ్యారు. క్రమశిక్షణతో చదువుతూ, ప్రతిరోజూ సమయపాలన పాటిస్తూ, గత ప్రశ్నపత్రాలను విశ్లేషిస్తూ బలహీన అంశాలను మెరుగుపరుచుకుని ఈ ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ నిరంతర శ్రమ, సరైన ప్రణాళిక ఉంటే ఎవరైనా పెద్ద లక్ష్యాలను సాధించగలరు అని స్పష్టం చేశారు. తన విజయానికి తల్లిదండ్రులు, గురువుల ప్రోత్సాహమే ప్రధాన కారణమని పేర్కొన్నారు.

## జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దులూరి



**చీరాల, మార్చి 24, ప్రభాతవార్త**
జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి డాక్టర్ కొలుసు పార్థసారధి అధ్యక్షతన, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీలు టి.మాధవరావు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, బాపట్ల, చీరాల, పర్చూరు, వేమూరు నియోజకవర్గాల శాసనసభ్యులు వేగేశని నరేంద్ర వర్మ రాజు, ఎం.కొండయ్య, సాంబశివరావు, నక్క ఆనందబాబు, ఎస్పీ ఉమామహేశ్వర్, జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, డీఆర్ఓ జి.గంగధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

### - వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి



**కొనకనమిట్ల, మార్చి 24, ప్రభాతవార్త**
మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు మంగళవారం పొదిలి సీఐ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రోడ్డు భద్రతా నియమాలు, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాలపై విద్యార్థులు, ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ పెంచి చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యలకాపాలను కట్టడి చేయాలని, ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలో నమోదైన హత్య కేసులు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్, ఇతర గ్రేవ్ కేసులను సమీక్షించారు. ఆయా పోలీసు స్టేషన్ పరిధిలో గ్రేడ్ కేసులు నమోదు, పురోగతి దర్యాప్తు తీరు మొదలగు అంశాలను గురించి ఆరా తీసి సదరు కేసుల పరిష్కారంకు దోహదపడే దర్యాప్తు విధానాలపై పోలీసులకు పలు సూచనలు చేశారు. సర్కిల్ పరిధిలో ముఖ్యమైన కేసులపై ఆరా తీశారు. నేరాలు, శాంతి భద్రతల పరిస్థితి అసాంఘిక కార్యకలాపాలపై సమగ్రంగా సమీక్షించి తరుచుగా చోటు చేసుకునే నేరాలపై అధికారులను ఆరా తీశారు. దర్యాప్తులో ఉన్న కేసులలో వృత్తి నైపుణ్యతతో శాస్త్రీ పద్ధతులలో దర్యాప్తు చేస్తూ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితులను అరెస్టు చేయాలని బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఎన్‌బీడబ్ల్యూలను వేగవంతంగా అమలు చేసి, నిందితులను త్వరితగతిన పట్టుకోవాలని అధికారులకు సూచించారు. వలస కార్మికులను తరుచుగా తనిఖీ చేస్తూ, కొత్తగా వచ్చిన వారిని గుర్తించి వారి వివరాలను సేకరించడంతో పాటు, లైవ్ స్కానర్ సహాయంతో వారి ఫింగర్ ప్రింట్స్ నమోదు చేయాలని సూచించారు. పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్‌పై దృష్టి సారించాలని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం ఇంకా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, మైనర్లు వాహనాలు నడపటం చట్టపరంగా నేరమని స్పష్టం చేశారు. మహిళలు, పిల్లల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని ఎస్పీ సూచించారు. చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు, ఇతర అనుమానిత వస్తువుల అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పొదిలి సీఐ ఎం.రాజేష్ కుమార్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీనివాసరవు, పొదిలి ఎస్సై రాజేష్ ఉన్నారు.

# రూరల్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**కందుకూరు మార్చి 24, ప్రభాతవార్త**
కందుకూరు మండలంలోని పాలూరు, దొండపాడు, శ్రీరంగరాజపురం, మదనగోపాలపురం గ్రామాలకు బుధవారం ఉదయం 9గ॥ నుంచి మధ్యాహ్నం 1గం॥వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నారు.పాలూరు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్‌లైన్ మరమ్మత్తుల దృష్ట్యా జరిగే ఈ విద్యుత్ సరఫరా అంతరాయంకు సహకరించాలని విద్యుత్ అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలం వెంటనే మంజూరు చేయాలి



**పుల్లలచెరువు, మార్చి 24, ప్రభాతవార్త**
తర తరాల నుంచి పేదరికంలో మగ్గిపోతున్న గిరిజనులు ఉండడానికి కాస్తంతా గూడు లేక గుడిసె కట్టుకునేందుకు కూడా స్థలం లేక అల్లాడుతున్నారని, కాబట్టి అర్హులైన పేదలకు ఇల్లు, ఇంటి స్థలాలు వెంటనే కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సాగు భూమి సాధనకై భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర పిలుపు మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం సీపీఐ కార్యదర్శి జీవీ గురునాథం అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మార్కాపురం జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు దేవెండ్ల శ్రీనివాస్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు గ్రామీణ ప్రాంత ప్రజలకు మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల ప్రజలకు రెండు సెంట్లు భూమిని కేటాయించాలని, అదే విధంగా గృహ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు మంజూరు చేయాలని అర్హులైన నిరుపేదలకు అద్దె ఇంట్లో నివసిస్తున్న వారికి ప్రభుత్వమే అద్దె చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల వాగ్దానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని చిన్న పీఆర్సీ తండా నివాసముంటున్న గిరిజనులకు రిజర్వు ఫారెస్టు భూమి నుండి విముక్తి చేస్తూ రెవెన్యూ భూమిలో ఇల్లు ఇంటి నివాస భూమి పట్టాలు ఇవ్వాలని సీపీఐ పార్టీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య మాట్లాడుతూ అర్హులైన వారికి వృద్దులకు, వితంతువులు, ఒంటరి మహిళలకు పెన్షన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. భూ మాఫియా ఆగడాలను నిలిపివేయాలని సాగులో ఉన్న రైతులకు పట్టాలు పంపిణీ చేయాలని, 50 సంవత్సరాలు నిండిన బీసీ వర్గాలకు పెన్షన్ వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. మండలంలో అన్ని వర్గాల వారికి స్మశాన వాటికలు నిర్మాణాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మర్రివేముల శాఖ కార్యదర్శి కంచర్ల గురవయ్య గౌడ్, చిన్న పీఆర్సీ తండా సీపీఐ శాఖ కార్యదర్శి దేవసూత్ మంత్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్సీ తండాలో రైతన్న మీ కోసం కార్యక్రమం



**పుల్లలచెరువు, మార్చి 24, ప్రభాతవార్త**
పుల్లలచెరువు మండలం పీఆర్సీ తండా గ్రామ పంచాయతీలో నిర్వహించిన రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఇంటింటికి వెళ్లి రైతులకు కరపత్రాలు అందజేస్తూ రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ వారికి అందుబాటులో ఉన్న పథకాలు, సబ్సిడీలు, ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ వివరించారు. ఈ కార్యక్రమంలో మండలకూటమి నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు పోట్ల గోవిందు, ఏఎంసీ ఛైర్మన్ చేకూరి సుబ్బారావు, రాష్ట్ర రైతు కార్యదర్శి కాకర్ల కోటయ్య, మండల సీనియర్ నాయకుడు రెంటపాళ్ళ సుబ్బారెడ్డి, గ్రామ పంచాయతీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముండ్లమూరులో పంచాయతీ సిబ్బందికి వాటర్ క్వాలిటీపై శిక్షణ

**దర్శి, మార్చి24, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండలంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు వాటర్ క్వాలిటీ అండ్ మానిటరింగ్‌పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హనుమాన్ బాబు సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా గ్రామాల్లో సురక్షితమైన తాగునీరు అందించేందుకు నీటి నమూనాలను ఎలా సేకరించాలి, వాటి నాణ్యత పరీక్షలు ఎలా నిర్వహించాలి, అలాగే పరీక్షల ఫలితాలను ఆన్‌లైన్‌లో ఎలా నమోదు చేయాలో సిబ్బందికి వివరించారు. అదే విధంగా రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి గ్రామంలోనూ తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సూచించారు. ఎక్కడైనా నీటి సమస్య తలెత్తిన వెంటనే స్పందించి, తక్షణ పరిష్కారం చూపాలని అదికారులను ఆదేశించారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రజలకు నిరంతరం సరఫరా చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.




# ప్రకృతి సంరక్షణలో విద్యార్థులదే భవిష్యత్తు పాత్ర

### - డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర డైరక్టర్ ఫరీదా టంపాల్





**పెద్దదోర్నాల, మార్చి 24, ప్రభాతవార్త**
అడవి వన్య ప్రాణుల జీవ వైవిద్యం, ప్రకృతి సంపద సంరక్షణలో విద్యార్థుల పాత్ర అత్యంత ముఖ్యమని, భవిష్యత్ పాత్ర వారిదేనని డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఇండియా డైరక్టర్ ఫరీదా టంపాల్ పేర్కొన్నారు. భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే చిన్న నాటి నుంచే ప్రకృతి పట్ల బాధ్యత భావాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. అంతర్జాతీయ అటవీ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం పెద్దదోర్నాల అటవీశాఖ రేంజ్,డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇండియన్ ఇమ్యూనోలాజికల్స్ సంస్థ సహకారంతో జీవవైవిద్య అవగాహన కార్యక్రమం పెద్దదోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అడవి, వన్య ప్రాణులు, జీవ వైవిద్యం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన బయోడైవర్సిటీ వాచ్, హాబిటాట్ డైయోరమ పోటీ, పోస్టర్ కొలేజ్ ఛాలెంజ్ వంటి కార్యక్రమాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఇండియా డైరక్టర్ ఫరీదాటంపాల్ మాట్లాడుతూ జీవ వైవిద్యం మానవ జీవనాధారం అని, అడవులు , వన్య ప్రాణులు నీటి వనరులు సమతుల్యంగా ఉండడం వల్ల మనుషుల జీవనం సాఫీగా సాగుతుందని వివరించారు. ప్రకృతిని నిర్లక్ష్యం చేస్తే ఆహారం, ఔషదాలు, జీవన వనరులపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. విద్యార్థులు ప్రకృతి పరిరక్షణలో ముందుండాలని పాఠశాల స్థాయి నుంచే పర్యావరణ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఇండియన్ ఇమ్యూనోలాజికల్స్ సంస్థ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ కే.ఆనంద్ కుమార్ మాట్లాడుతూ డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఇండియా నిర్వహిస్తున్న పర్యావరణ అవగాహన చైతన్య కార్యక్రమాలను అభినందిస్తూ ఆ సంస్థ నిర్వహించే కార్యక్రమాలు కీలకంగా ఉన్నాయని అయితే సమిష్టి కృషి అవసరమని భవిష్యత్తులో తమ సహకారం కొనసాగుతుందని తెలిపారు. దోర్నాల అటవీ శాఖ రేంజ్ అధికారి హరి మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణ బాధ్యతను పెంపొందించడం ద్వారా మాత్రమే భవిష్యత్తు తరాలకు సుస్థిరమైన, సురక్షితమైన వాతావరణం అందించగలమని ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో అటవీ సంరక్షణపై చైతన్యం పెరిగే భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షకులుగా ముందడుగు వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్యామ్ ప్రసన్న తాంజలి, డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఇండియా కోఆర్డినేటర్ ఎంఎస్ తిరుమలరావు, డెటాల్ బనేగా స్వస్థ ఇండియా కో ఆర్డినేటర్ లక్ష్మీ, ఉపాధ్యాయులు వి.నాగమూర్తి, కోలా కిరణ్ కుమార్, సురభి అనసూయ దేవి, హెచ్ రామానాయక్, పి.రామా నాయక్, ఏపీటీ డబ్ల్యూరేఎస్ బయాలజీ ఉపాధ్యాయులు వైఫ్ ప్రిన్స్, మస్తాన్ నాయక్‌లు పాల్గొన్నారు. పెద్దదోర్నాల ఏకలవ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఏపీడబ్ల్యూఏఎస్ బాయ్స్ ,గర్ల్స్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ విద్యాలయం విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.

# రైతు సేవా కేంద్రాల్లో రైతన్న మీ కోసం వారోత్సవాలు



**పెద్దదోర్నాల, మార్చి 24, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల మండలంలోని 10 రైతు సేవా కేంద్రాలలో రైతన్న మీ కోసం వారోత్సవాలు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి డి.జవహర్ లాల్ నాయక్, జమ్మిదోర్నాల, చిన్న గుడిపాడు, పెద్ద బొమ్మలాపురం గ్రామాలలో పర్యవేక్షణ చేయడం జరిగింది. రైతన్న మీ కోసం యొక్క ముఖ్య ఉద్దేశం రైతులకు పంచ సూత్రాలపై ప్రతి కుటుంబానికి గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా రైతులకు తెలియజేయడం జరుగుతుంది. నీటి లభ్యత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, సాంకేతిక వ్యవసాయ వినియోగం, ఆహార శుద్ధి పరిశ్రమ విస్తరణ, రైతులకు ఆర్థిక సహాయం ఈ 5 పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే వాణిజ్య పంటలకు బదులుగా చిరు ధన్య పంటలు, పప్పు జాతి పంటలు సాగు చేయాలని చెప్పడం జరిగింది. అలాగే మిశ్రమ పంటలు, అంతర పంటలు, నవ ధాన్యాలు, నూనె గింజల పంటలు సాగు చేయాలని తెలిపారు. రానున్న వేసవిలో ప్రత్తి పంటకు బదులుగా నవ ధాన్యాలు పంటలు సాగు చేసి 30-45 రోజుల తరువాత భూమిలో కలియ దున్నాలని, అలా చేసినట్లయితే భూమికి మంచి సారవంతం ఉంటుంది. కాబట్టి రైతులు ప్రధాన పంట వేసే ముందు ఈ నవ ధాన్యాలు లేక పీఎండీఎస్ కిట్స్ చల్లుకోవాలని తెలిపారు. పొగాకు పంట సాగు చేయరాదని, ప్రభుత్వం కొనుగోలు నిషేధం చేయడం జరిగిందని, కాబట్టి పొగాకు పంటకు ప్రత్యామ్నాయంగా కంది, మొక్కజొన్న, పంటలు ఖరీఫ్‌లో సాగు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వి.పరిపూర్ణ, ఫిషరీస్, అసిస్టెంట్ కాశయ్య, వీఏఏ పార్వతి, రవి కుమార్, ఏపీ సీఎన్ఎఫ్ సిబ్బంది వెంకట నారాయణ రెడ్డి, లక్ష్మయ్య, రైతులు పాల్గొన్నారు.

### హౌస్ టాక్స్ కలెక్షన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి



**దర్శి, మార్చి 24, ప్రభాతవార్త**
జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు రాజంపల్లి గ్రామ పంచాయతీలో హౌస్ టాక్స్ కలెక్షన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇంటి పన్నులు రూపాయలు మొత్తం రూ.25485 వసూళ్లు చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంటి పన్ను ప్రతి ఒక్కరు గ్రామ పంచాయతీకి చెల్లించడం ఎంత ఆవశ్యకతమో ప్రజలకు వివరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ నాయకులతో, అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరు విధిగా ఇంటి పన్ను వసూళ్లు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కల్పన, డిప్యూటీ ఎంపీడీవో సుధాకర్, పీడీవో ఝాన్సీ రాణి, హౌస్ టాక్స్ కలెక్షన్ టీమ్ మెంబర్స్ పాల్గొన్నారు.

# యూటీఎఫ్ ఆధ్వర్యంలో రణభేరీ 3.0 కార్యక్రమం



**దర్శి, మార్చి 24, ప్రభాతవార్త**
యూటీఎఫ్ ఆధ్వర్యంలో దర్శి డివిజన్ స్థాయిలో రణభేరీ 3.0 కార్యక్రమాన్ని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మీనిగ శ్రీను అధ్యక్షతన స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ప్రాంగణం నందు నిరాహార దీక్షను ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా యూటీఎఫ్ ప్రకాశం జిల్లా పూర్వపు ప్రధాన కార్యదర్శి డి.వీరాంజనేయులు హాజరై యూటీఎఫ్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. ఏప్రిల్ 28న ఛలో సెక్రటరేట్‌ను నిర్వహిస్తామని జిల్లా కార్యదర్శి టి.రాజశేఖర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల నాయకులు జి.విజయ్ కుమార్, ఎల్ఆర్ స్రవంతి, వి.ధనలక్ష్మీ, కో కన్వీనర్ బి.జ్యోతి, బి.అనసూయ, ధనలక్ష్మీ, సత్యవాణి, పి.కాశీం, ఎస్.ఏడుకొండలు, కే.రామారావు, కమ్మా శ్రీనివాసరావు, వి.రామిరెడ్డి, ఏ.రామారావు, రవి, జి.కోటేశ్వరరావు, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగయ్యాయి

### - ఎంఈఓ రాజాల కొండారెడ్డి



**సీఎస్‌పురం, మార్చి 24, ప్రభాతవార్త**
గ్యారంటీడ్ ఫౌండేషన్ లిటరసీ న్యూమరసీ(జీఎఫ్ఎల్ఎన్) కార్యక్రమం అమలు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయిలో విద్యా ప్రమాణాలు మెరుగయ్యాయని మండల విద్యాశాఖ అధికారి రాజాల కొండారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని 4 క్లస్టర్ల పరిధిలో 52 పాఠశాలలకు చెందిన 232 మంది విద్యార్థులకు గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ పోటీలు నిర్వహించారు. సీఎస్‌పురం, శీలంవారిపల్లి, నాగులవరం, అంబవరం క్లస్టర్ల పరిధిలో పాఠశాల స్థాయి విజేతలకు క్లస్టర్ పరిధిలో పోటీలు నిర్వహించారు. తెలుగు, ఆంగ్లం, గణితంలలో విద్యార్థుల సామర్థ్యాలకు పరీక్షించారు. 75 రోజుల పాటు అమలు చేసిన జీఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం వల్ల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు మెరుగయ్యాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా ప్రమాణాలు ఉన్నాయని, తల్లిదండ్రులు, సమాజంలోని భాగస్వాములు ఎవరైనా తమ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన స్థాయిలను పరీక్షించుకోవచ్చనే ఛాలెంజ్‌ని జీఎఫ్ఎల్ఎన్ అమలు తర్వాత అందరికి తెలిసేలా చేయడం జరిగిందని ఎంఈఓ రాజాల కొండారెడ్డి అన్నారు. నాలుగు క్లస్టర్ల పరిధిలో 20 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని మండల స్థాయి జీఎఫ్ఎల్ఎన్ పోటీలు ఈనెల 31వ తేదీన నిర్వహించడం జరిగిందన్నారు. మండల స్థాయి విజేతలకు మెమోంటోలు, సర్టిఫికేట్లు అందిస్తామన్నారు. మండలం తరుపున 5 గురు విద్యార్థులను జిల్లా స్థాయి జీఎఫ్ఎల్ఎన్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని ఎంఈఓ కొండారెడ్డి తెలిపారు. జీఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలులో భాగంగా మంచి పనితీరు కనపరిచి ఉపాధ్యాయులు జే.భారతి మహేశ్వరరెడ్డి, విద్యార్థులను సత్కరించడం జరిగింది. మండలంలోని క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు షేక్ కరీమున్నీసా బేగం, షేక్ షరీఫ్, బి.డేవిడ్, ఎన్.తిరుపతయ్య, సీఆర్ఎంటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎస్ఎంసీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

8_8.qxd 3/24/2026 11:26 PM Page 1



## పేదలకు జానెడు జాగా ఇవ్వలేని ప్రభుత్వం ఎందుకు..?

**- కనిగిరిలో సీపీఐ ఆగ్రహం**





**కనిగిరి, మార్చి 24, ప్రభాతవార్త**

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని, పేదలకు జానెడు జాగా కూడా ఇవ్వలేని ప్రభుత్వం ఎందుకని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ యాసిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర సమితి పిలుపు మేరకు కనిగిరి మండల సమితి ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందిటి మోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఇళ్ల స్థలాలు ఇవ్వలేని పరిస్థితి ఉంటే బాడుగ ఇళ్లలో నివసిస్తున్న పేదలకు ప్రభుత్వమే అద్దె చెల్లించాలని అన్నారు. భూ మాఫియా, మైనింగ్ మాఫియాలను అడ్డుకోవాలని, భూమి లేని నిరుపేదలకు సాగు భూమి పంపిణీ చేయాలని, అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణాలు, గ్రామాలలో దళితులకు స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు స్వాధీనం చేయాలని కోరారు. సీపీఐ మండల కార్యదర్శి జీపీ రామారావు మాట్లాడుతూ గతంలో ఇళ్ల నిర్మాణం పేరుతో పేదలను అప్పుల్లో ముంచారని, ప్రస్తుతం కూడా ఎన్నికల హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కాశీం పీరా, ఏఐవైఎఫ్ నాయకులు పుట్టా సుబ్బారావు, మహిళా నాయకురాలు బషీరా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గోర్రుముచ్చు తిరుపాలు, ఉస్తెల వెలుగొండయ్య, ఖాదర్ మస్తాన్, రామయ్య, జయంపు కోటయ్య, బాల కేశవులు, రాజ్యం, సీపీఐ కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## యానాది కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

**- మాజీ చైర్మన్ అబ్దుల్ గఫార్ డిమాండ్**



**కనిగిరి, మార్చి 24, ప్రభాతవార్త**

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఎస్టీ యానాది కాలనీలో మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ డిమండ్ చేశారు. కాలనీ ప్రజల ఫిర్యాదు మేరకు మంగళవారం ఆయన యానాది కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు డ్రైనేజీ కాలువలు సరిగా లేకపోవడం, తాగునీటి కొరత, విద్యుత్ సమస్యలు, వీధి లైట్లు పని చేయకపోవడం, పారిశుధ్యం లోపం వంటి సమస్యలను వివరించారు. అదే విధంగా కాలనీలో విష సర్పాలు సంచరిస్తుండడంతో భయాందోళనలకు గురవుతున్నామని తెలిపారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి సమస్యలు పరిష్కారం కాలేదని వాపోయారు. దీనిపై స్పందించిన మాజీ చైర్మన్ అబ్దుల్ గఫార్ సంబంధిత అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి కాలనీ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. తాగునీరు, లైటింగ్, డ్రైనేజీ, పారిశుధ్యం, రహదారి మరమ్మత్తుల పనుల్లో అధికారులు నిర్లక్ష్య వైఖరి వీడి ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. వీధుల్లో మురుగు కాలువలు శుభ్రపరిచి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం అధికారుల బాధ్యత అని, ఇప్పటికైనా స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు అంజయ్య, శ్రీనివాసులు, మల్లయ్య, తిరుపతయ్య, అంకమ్మ, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 గృహాల బిల్లులు వేగంగా విడుదల చేయాలి



**కనిగిరి, మార్చి 24, ప్రభాతవార్త**

కనిగిరి మున్సిపాలిటీ 12వ వార్డు ఎస్సీ పాలెంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కింద మంజూరైన గృహాలకు సంబంధించిన బిల్లులను త్వరితగతిన విడుదల చేయాలని టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ అధికారులను కోరారు. ఈ మేరకు గృహాల నిర్మాణానికి సంబంధించిన బిల్లుల విడుదల ప్రక్రియను పరిశీలించే కార్యక్రమం నిర్వహించగా, హౌసింగ్ బోర్డు డీఈ కోటిరెడ్డితో కలిసి షేక్ ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన గృహాల బిల్లులు ఆలస్యంగా కాకుండా వెంటనే విడుదల చేయాలని, పనులు ఆగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహాల నిర్మాణంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించి, పనులు వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనం నిజమైన లబ్దిదాఉలకు చేరేలా పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి బుల్లా బాలబాబు, వార్డు అధ్యక్షులు ఆలూరి ఆలిస్, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గోశాలకు వరిగడ్డి వితరణ



**అద్దంకి ,మార్చి 24,ప్రభాతవార్త**

సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారి దేవస్థానం ప్రాంగణంలో ఉన్న గోవులకు 4 ట్రక్కుల గడ్డి దాతల సహకారంతో గోశాలకు అందజేశారు. అద్దంకి చెందిన కుందా వెంకట సత్యనారాయణ, మేదరమట్ల వాస్తవ్యులు రామా మెడికల్ ప్రోప్రైటర్ నిడమానూరు వెంకటేశ్వర్లు ధర్మపత్ని సుబ్బరత్నం కుటుంబ సభ్యులు, భాస్కర్ మెడికల్స్ ప్రోప్రైటర్ వంకాయల ఆంజనేయులు ధర్మపత్ని శివ జ్యోతి, ఉప్పుమాగులూరు గ్రామానికి చెందిన కలికి వెంకట రెడ్డి కుటుంబ సభ్యులు దేవస్థానంలో ఉన్న గోవులకు గడ్డిని పాలకమండలి అధ్యక్షులు చుండూరు మురళీ సుధాకర్ రావు, గోశాల నిర్వాహకులు సుబ్బారావు, సిబ్బంది ద్వారా గోశాలకు అందజేశారు. ఈ గ్రాసం విలువ 45 వేల రూపాయలు.

## ఎఎంసి ద్వారా గుడిపాడు, వెంకటాపురాలలో పశువైద్యశిబిరాలు



**అద్దంకి, కొరిసపాడు , మార్చి 24, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకులు, గుంటూరు 2025-26 ఆర్థిక సంవత్సరమునకు వ్యవసాయ మార్కెట్ కమిటీ, అద్దంకి ప్రకటిత ప్రాంతములో రెండు పశువైద్య శిభిరములు నిర్వహించారు. పశుసంవర్ధకశాఖ వారి సహకారముతో మంగళవారం కొరిశపాడు మండలంలోని పి.గుడిపాడు, అద్దంకి మండలంలోని వెంకటాపురం గ్రామాలలో ఉచిత పశు వైద్య శిభిరములు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ, అద్దంకి నుండి చైర్మన్ వరగాని పద్మావతి, ఎడిఎం ప్రత్యేక శ్రేణి కార్యదర్శి కె.సూర్యప్రకాష్ రెడ్డి , ఇతర సిబ్బంది పశుసంవర్ధక శాఖ నుండి డాక్టర్ యం.రాంబాబు, విఎఎస్ కొరిశపాడు, డాక్టర్ యం.సైదయ్య, విఎస్ బొమ్మనంపాడుతోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఆయా గ్రామ పశు పోషకులు, రైతులు పాల్గొన్నారు. ఈ శిబిరములలో ఆవులు, గేదెలు, దూడలు, గొర్రెలు, పొట్టేళ్ళు మొదలగు పశువులకు సాధారణ వ్యాధులకు, గర్భకోశ తదితర వ్యాదులకు ఉచితముగా వైద్యము, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.గుడిపాడు గ్రామంలో 60 మంది రైతులకు సంబందించిన 91 గేదెలకు, 14 దూడలకు, 1220 గొర్రెలకు, 1 ఆవుకు, వెంకటాపురం గ్రామంలో 50 మంది రైతులకు సంబందించిన 45 గేదెలకు, 750 గొర్రెలకు, 14 దూడలకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

## అపరాలు సాగు ద్వారా అదనపు ఆదాయం - ఎఓ



**అద్దంకి , మార్చి 24, ప్రభాతవార్త**

మాగాణి భూములలో అపరాలు సాగు ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. ధర్మవరం గ్రామంలో నిర్వహించిన జాతీయ ఆహార భద్రత, పోషకాహార పథకం ఆత్మ నిర్భరతా భారత్‌లో భాగంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ మాగాణి సాగు తరువాత మినుము, పెసర, నువ్వులు పంటలు సాగు ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. తక్కువ కాలం రకాలు ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రతి రైతు ఫార్మర్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, ఈకెవైసి పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సొసైటీ అధ్యక్షుడు చాగంటి రాజేంద్ర ప్రసాద్, గ్రామ వ్యవసాయ సహాయకులు దేశయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది ప్రత్యేక సంచిక అవిష్కరణ



**అద్దంకి , మార్చి 23, ప్రభాతవార్త**

అద్దంకిలో సాహిత్య ప్రస్థానం ఉగాది ప్రత్యేక సంచిక ఆవిష్కరణ స్థానిక దత్త సాయి క్లినిక్‌లో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా సాహితీ స్రవంతి కన్వీనర్ చందలూరి నారాయణరావు ఈ ఉగాది ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ప్రపంచ స్థాయిలో సాహిత్యాన్ని పరిచయం చేయడంలో ముందున్న ఈ పత్రిక నేడు ఉగాది సందర్భంగా ప్రముఖ కవుల కవితలతో మన ముందుకు రావడం విశేషం అని అన్నారు. ప్రస్తుత యుద్ధం నేపథ్యంగా వ్రాయబడిన పలు కవితలు పలువురిని ఆకర్షిస్తున్నాయి అని అన్నారు. అదే విధంగా సంస్థ ప్రధాన కార్యదర్శి ఆర్.వి రాఘవరావు మాట్లాడుతూ పలు సమస్యల పట్ల సాహిత్యమే ఓ ఆయుధంగా యువత ఆలోచనకు పదునుపెట్టే మంచి రచనలతో గొప్ప సేవ చేస్తున్న సాహితీ స్రవంతి కృషి అద్వితీయం అన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న అభ్యుదయ సాహితీ విశ్లేకులు కుమారి మిట్ట శ్రీ వైష్ణవి, యం. కామేశ్వరశర్మ, బెజ్జంకి చంద్రశేఖరరావు తదితరులు ప్రసంగించారు.

## ఉరికంబాన్ని ముద్దాడిన స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్

**- డివైఎఫ్ఐ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కే వి పిచ్చయ్య**



**అద్దంకి ,మార్చి 23, ప్రభాతవార్త**

స్వాతంత్ర సమరయోధులు 23 సంవత్సరాల వయసులోనే దేశం కోసం ఉరికంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్‌లు, అని డివైఎఫ్ఐ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కె.వి పిచ్చయ్య అన్నారు. మంగళవారం భగత్ సింగ్ 95 వ వర్ధంతి వారోత్సవాలలో భాగంగా అద్దంకి లోని స్థానిక సుందరయ్య భవన్‌లో డివైఎఫ్ఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి జె వి వి, సిఐటియు నాయకులు మన్నెం త్రిమూర్తులు, తంగిరాల వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు 1907 సెప్టెంబర్ 27వ తేదీన పంజాబ్ రాష్ట్రంలోని లుధియాన గ్రామంలో జన్మించిన భగత్ సింగ్ దేశం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పార్లమెంటుపై లెక్కచేయకుండా బాంబులు విసిరి నిరసన తెలియజేసి దేశ స్వతంత్రం కోసం ప్రాణాలను అర్పించిన త్యాగధనుడని కొనియాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నేతలు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న దాఖలు లేవని, మేమే నిజమైన దేశభక్తులము అని ఈరోజు ప్రచారం చేసుకుంటూ దేశంలో మతాలు, కులాల మధ్య వైరుధ్యాన్ని పెంచుతూ రాజకీయంగా ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. నేటి యువత చెడు మార్గంలో కాకుండా మంచి మార్గంలో నడవాలని దేశంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కాపాడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బీ విజయ్ కుమార్. ఈ నాగేశ్వరరావు. పి తిరుపతిరెడ్డి. పి ఆదాము. యు సామెల్. జాన్. కే హనుమంతరావు. మేడికొండ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు

## లక్ష ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్‌ని ప్రకటించాలి

**- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య**



**ముండ్లమూరు, మార్చి 24, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం పది వేల పోస్టులతో జాబ్ క్యాలెండర్‌ని ప్రకటించిందని అలా కాకుండా లక్ష ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్‌ని ప్రకటించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని జమ్మలమడక గ్రామంలో స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ రాజ్ గురు, సుఖదేవ్‌ల 95వ వర్ధంతి డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి రైతు నాయకుడు హనుమంతరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేవీ పిచ్చయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోతుందని రాష్ట్రంలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని నిరుద్యోగులకు వయోపరిమితిని పెంచాలని, బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి భగత్ సింగ్ అని ఆయన 23 సంవత్సరాలు వయసులోనే ఉరి కంబాన్ని ముద్దాడిన స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ అని కొనియాడారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ యువకుడు భగత్ సింగ్ స్ఫూర్తి మత్తు పదార్థాలని అడ్డుకోవాలని వ్యతిరేకంగా పోరాడాలని, ప్రభుత్వ రంగ సంస్థలనీ కాపాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బారావు, లక్ష్మీ నారాయణ, సుధాకర్, పున్నారావు, శ్రీను, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

### కార్యకర్త మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు



**దర్శి, మార్చి 24, ప్రభాతవార్త**

దర్శి మండలంలోని పోతకమూరు పంచాయతీ చెరువుకొమ్ముపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త ఇస్తాలా కోటేశ్వరరావు తండ్రి పిచ్చయ్య అనారోగ్యంతో మరణించగా చెరువుకొమ్ముపాలెం గ్రామానికి వెళ్లి కోటేశ్వరరావు పార్థివ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు దర్శి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు మాట్లాడుతూ కోటేశ్వరరావు కుటుంబానికి అండగా ఉంటానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ కామిరెడ్డి వెలుగొండరెడ్డి, గొర్రె సుబ్బారెడ్డి, బత్తుల శ్రీనాథ్, చెరువుకొమ్ముపాలెం నాయకులు ఆకుల వెంకటరావు, బొట్ల కోటేశ్వరరావు, బొట్ల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆ కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందని పాపారావు తెలిపారు.

# నేషనల్ టీబీ అవగాహన ర్యాలీ

**- ప్రభుత్వ వైద్యాధికారులు ఎం.జాస్మిన్, జంగా వెంకటేశ్వర్లురెడ్డి**



**ముండ్లమూరు, మార్చి 24, ప్రభాతవార్త**

నేషనల్ టీబీ అవగాహన కార్యక్రమం ర్యాలీ మంగళవారం ముండ్లమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైద్యాధికారులు డాక్టర్ ఎం.జాస్మిన్, డాక్టర్ జే.వెంకటేశ్వరరెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ టీబీ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శారద, హెల్త్ సూపర్ సుబ్బారావు, ఎస్‌టీఎల్‌సీ సాయి, దర్శి వారు క్షయ వ్యాధిని ఎలా అరికట్టాలి లేదా నియంత్రించాలి అని ప్రజలకు అవగాహన కల్పించారు.

# పులిపాడులో రైతన్న మీ కోసం



**ముండ్లమూరు, మార్చి 24, ప్రభాతవార్త**

మండలంలోని పులిపాడు గ్రామంలో రైతున్న మీ కోసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి తిరుమలరావు మాట్లాడుతూ అన్ని రైతు సేవ కేంద్రం సిబ్బంది ప్రతిగ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహిస్తున్నారని రైతులకు నీటి భద్రత డిమాండ్ ఆ తర్వాత పంటలు అగ్రిటెక్ ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ధర వంటి పది సూత్రాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా పసుపుగల్లు, సింగన్నపాలెం సొసైటీ ఆధ్వర్యంలో కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు విజయ నిర్మల, కేవీకే శాస్త్ర వేత్త వెంకటేశ్వరరెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి




**దర్శి, మార్చి 24, ప్రభాతవార్త**

సీపీఐ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా దర్శిలో పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, సామాజిక పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని దర్శి ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ దర్శి నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఆర్.కరుణానిధి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి ఇంకా ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ దర్శి పట్టణ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు, సీపీఐ సీనియర్ నాయకులు కల్లూరి పెద్ద ఆంజనేయులు, సీహెచ్ అరుణ, అంజమ్మ, వి.శ్రీను,సందు ఏడుకొండలు, ప్రసాద్, బత్తుల బ్రహ్మయ్య, పెద్దిరెడ్డి,ఇళ్లస్థలాల అర్జీదారులు, పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌సి కమిషన్ ఏర్పాటు చేయాలి



**అద్దంకి , మార్చి 24, ప్రభాతవార్త**

యుటిఎఫ్ రణభేరిలో భాగంగా మంగళవారం అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గస్థాయిలో నిరాహార దీక్ష కార్యక్రమం స్థానిక బంగ్లా రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజి శ్రీనివాసరావు మాట్లాడుతూ 12వ పిఆర్సి కమిషన్ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డి ఏ లను చెల్లించాలని, హెల్త్ కార్డులకు సంబంధించిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, జీవో నంబర్ 57ను వెంటనే అమలు పరచాలని ఆయన కోరారు. అలాగే యుటిఎఫ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నస్టూడెంట్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో ఉపాధ్యాయులందరూ పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచవలసిన బాధ్యత యూటీఎఫ్ కార్యకర్తలపై ఉందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులలో సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించక పోతే చలో సెక్రటేరియట్ కార్యక్రమం కూడా త్వరలో చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు వై వెంకట్రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె బాబురావు, కుటుంబం సంక్షేమ డైరెక్టర్ బి. చంద్రశేఖర్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బీవీ రత్నం, బి పూర్ణచంద్రరావు, బి రవిచంద్ర,డి. రామాంజనేయులు, భాస్కర్, అజయ్, సర్వేశ్వరావు, హనుమంతరావు,కె. గంగాధర్, ఇ.రామారావు. వి సుధాకర్, శ్రీనివాస్,ప్రసాద్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు అద్దంకి నియోజకవర్గ నేతలతో జగన్ సమావేశం

**- అద్దంకి నేతలకు కేంద్ర కార్యాలయం నుంచి ఫోన్ ద్వారా పిలుపు**

**- ఉదయం 10 గంటలకు చేరుకోవాలని ఆదేశం**



**అద్దంకి , మార్చి 24, ప్రభాతవార్త**

వైఎస్‌ఆర్‌సిపి కేంద్ర కార్యాలయం తాడేపల్లిలో బుధవారం ఉదయం 10గంటలకు అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గంలోని వైసిపి నేతలతో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ నేతలకు దిశ నిర్దేశం చేయనున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు అద్దంకి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిపై చర్చించి, బలోపేతం కొరకు ఆయన పలు సూచనలు చేయనున్నట్లు కూడ తెలుస్తుంది. అద్దంకి నియోజకవర్గానికి సమన్వయకర్తగా డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్‌ను నియమించిన తరువాత మొదటి సారిగా నియోజక వర్గ స్థాయిలో ముఖ్యమైన నేతలతో జగన్‌మోహన్‌రెడ్డి సమావేశం నిర్వహించడం ఇదే ప్రథమం. ఇటీవల నియోజకవర్గం నుండి జగన్‌మోహన్‌రెడ్డితో సమావేశం కొరకు, అటు 5మండలాలతోపాటు అద్దంకి పట్టణానికి చెందిన సుమారు 450 పేర్లను కేంద్ర కార్యాలయానికి పంపినట్లు సమన్వయకర్త డాక్టర్ అశోక్‌కుమార్ వెల్లడించారు. అయితే కేంద్ర కార్యాలయం ఆయా జాబితాను పరిశీలించి, బుధవారం నాటి సమావేశానికి ఆహ్వానాలను ఫోన్ ద్వారా పంపుతున్నట్లు ఆయన వెల్లడించారు. మంగళవారం మధ్యాహ్నం నుండి నియోజకవర్గంలోని 5మండలాలతోపాటు అద్దంకి పట్టణానికి చెందిన ప్రజాప్రతినిధులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులుకు పార్టీ కేంద్ర కార్యాలయం నుండి బుధవారం నాటి సమావేశానికి హజరు కావాలని ఫోన్ ద్వారా సమాచారం ఇస్తున్నట్లు తెలుస్తుంది.

# ఎన్నికల హామీలు తక్షణమే అమలు చేయాలి

**- సీపీఐ జాతీయ కార్యదర్శి రావుల వెంకయ్య**



**కందుకూరు మార్చి 24, ప్రభాతవార్త**

2024 ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు/ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. నిర్లక్ష్యం ప్రదర్శిస్తే లబ్ధిదారులను మమేకం చేసి భూ పోరాటానికి సిద్ధపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీపీఐ రాష్ట్ర సమితిపిలుపు మేరకు మంగళవారం కందుకూరులో సిపిఐ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత ఎన్నికల సందర్భంగా నిరుపేదలకు ఇంటినివేశనస్థలం, గృహనిర్మాణానికి రూ.5లక్షలు మంజూరుతోపాటు ఇచ్చిన అనేక హామీలును వెంటనే అమలు చేయాలన్నారు. అర్హులైన వారందరికి సామాజిక పించన్లు మంజూరుచేయాలన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఇంటినివేశన స్థలం నిమిత్తం లబ్ధిదారులకు మంజూరుచేసిన ఒక సెంటు భూమి ఎలా సరిపోతుందని కూటమి నేతలు చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు ఆనాడు ప్రశ్నించినట్లు తెలిపారు. తాము అధికారంలోకి వస్తే పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు కేటాయిస్తామని, గృహనిర్మాణాలకు రూ.5లక్షల ఇస్తామని నమ్మబలికారని రావుల తెలిపారు. అధికారంలోకి రాగానే సదరు హామీలను గాలికొదిలేయడం మంచి పద్ధతి కాదన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి భూసి సురేష్ బాబు మాట్లాడుతూ ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను తు.చ. తప్పకుండా అమలు చేయాలన్నారు. అర్హులకు సామాజిక పించన్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు యర్రంశెట్టి ఆనందమోహన్, కె.మురళి, నత్తా రామారావు, నీలిశెట్టి నరసయ్య, బొజ్జ చంద్రమోహన్, చేవూరి దుర్గాప్రసాద్, నాయకులు ఉప్పుటూరి మాధవరావు, బొల్లోజుల బాలబ్రహ్మాచారి, కోటేశ్వరరావు, లింగాబత్తిన మాధురి, స్కంద పూరిపెయింట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు జమ్మలమడుగు రవి, కంకణాల చిన బ్రహ్మయ్య, సింగయ్య, మిట్టనోసల సుభాన్, పొంతగాని మాధవ, తన్నీరు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం






**చీరాల, మార్చి 24, ప్రభాతవార్త**

రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల , రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సంయుక్త ఆధ్వర్యంలో గోలి సదాశివరావు కళ్యాణ మండపం నందు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరంను చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి టి.చంద్రశేఖర్ నాయుడు చేతుల మీదుగా ప్రాంభోత్సవం చేయించారు. 180 మంది మహిళలు, పురుషులు హాజరై గదులలో, బస్ నందు వైద్య పరీక్షలు చేయించు కున్నారు. కార్యక్రమంలో జాలాది కృష్ణమూర్తి, తిరుమలశెట్టి లక్ష్మీ ప్రతాప్, పోలుదాసు రామకృష్ణ, పసుమర్తి రంగారావు, కొంగర రామచంద్రరావు, బి.హేమంత్ కుమార్, గుర్రం రాఘవరావు, గుద్దంటి రమేష్, జీవై ప్రసాద్, సుభాషిణి, రామారావు, శ్రీరాం రమేష్, డీవీ సురేష్, మురళీకృష్ణ, డాక్టర్ రవికుమార్, డాక్టర్ శైలజ, మెమోగ్రాం టెక్నిషియన్ మహేశ్వరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం చీరాల పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



**చీరాల, మార్చి 24, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్చి 28న చీరాల నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్ జిల్లా అధికారులతో కలిసి చీరాల 2 టౌన్, రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో సభా వేదిక, హెలిప్యాడ్‌లకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు. హెలిప్యాడ్, మీటింగ్ ప్రదేశాల కోసం చీరాల వీఆర్ఎస్, వైఆర్ఎన్ డిగ్రీ కళాశాల మైదానం , వీఆర్ఎస్, వైఆర్ఎన్ ఇంజనీరింగ్ కళాశాల మైదానం, వాడరేవు గ్రామంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల ప్రాంగణాలను పరిశీలించారు. అదే విధంగా ఏపీ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ఇతర పలు ప్రదేశాలను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చీరాల డీఎస్పీ ఎండీ మొయిన్, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, చీరాల - 2 టౌన్, 1 టౌన్, రూరల్ సీఐలు, ఆర్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

